క్లుప్తంగా

పేదల అభ్యున్నతికి కేంద్రం కృషి

బజార్‌హత్నూర్: పేదల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ అజాడే జయశ్రీ అన్నారు. గురువారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల క్యాలెండర్‌ను మండల కేంద్రంలో విడుదల చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బత్తిని సుధాకర్ యాదవ్, ఎంపీటీసీలు సోన్‌టాకే గజానంద్, విజయ, లక్ష్మీచందు, కేవల్‌సింగ్, పెరుగు సంతోష్, చట్ల వినిల్, నారడి లింగన్న, బలిరాం, రజాక్ పాల్గొన్నారు.

నేడు ధ్యాన మందిరం వార్షికోత్సవం

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలోని పూలాజీ బాబా ధ్యాన మందిరం వార్షికోత్సవాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు బలిరాం తెలిపారు. ఉదయం 9 గంటలకు మహాపూజ, ప్రవచనాలు, అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

భూమిపూజ

బోథ్: మండలంలోని పొచ్చర గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి స్థానిక ఎంపీటీసీ అడ్లూరి రాజమ్మ మహిపాల్ గురువారం భూమిపూజ చేశారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

‘ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి బీజేపీకి లేదు’



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఇంద్రవెల్లి: నాగోబా ఆలయానికి రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమి లేదని బీజేపీ నాయకులకు విమర్శించే స్థాయి లేదని బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నాగోబా ఆలయానికి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ. 10 కోట్ల నిధులతో ప్రకార మండపం, దర్బార్ హాల్, ముత్నూర్ నుంచి నాగోబా ఆలయం వరకు డబుల్‌రోడ్డు, స్టేడియం ఏర్పాటు చేసిందన్నారు. చేసిన అభివృద్ధి కనిపించకపోతే కంటివెలుగులో పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈసందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ మారుతి డోంగ్రె, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అంజద్, బీఆర్‌ఎస్ కోఆర్డినేటర్ సుఫియన్, కోవ రాజేశ్వర్, దేవ్‌పూజే మారుతి, కనక హనుమంత్‌రావ్, తుకారం పాల్గొన్నారు.

పగలే వెన్నెల..



పట్టపగలు వెలుగుతున్న విద్యుత్ దీపాలు

నేరడిగొండ: మండలంలోని బోథ్ ఎక్స్‌రోడ్ సమీపంలో గల హైవే బ్రిడ్జి వద్ద పట్టపగలే విద్యుత్ దీపాలు వెలుగుతున్నాయి. ప్రజలపై కరెంట్ చార్జీల భారం మోపడమే కాకుండా ఏసీడీ చార్జీలు వేస్తున్నారు. ఇలాంటి తరుణంలో పగలే వీధి లైట్లు వెలుగుతున్నా.. అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.

కబడ్డీ పోటీలు

కడెం: మండలంలోని లక్ష్మీసాగర్ గ్రామంలో గురువారం కబడ్డీ పోటీలు నిర్వహించారు. విజేతగా నిలిచిన యూత్ జట్టుకు సర్పంచ్ బానవత్‌బేబీ రూ.మూడు వేలు, రన్నరప్‌కు రూ.1500, ఎల్లర్స్ విజేతకు ఉప సర్పంచ్ ముడికే మల్లేశ్ రూ.వెయ్యిని అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మల్లేశ్, తదితరులు ఉన్నారు.

అక్రమ బదిలీలు అరికట్టాలి

కడెం: ఉపాధ్యాయుల అక్రమ బదిలీలను ఆరికట్టాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య రాజేశ్‌నాయక్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యాశాఖలో బదిలీ, పదోన్నతుల షెడ్యూల్ విడుదల కాకముందే రంగారెడ్డి జిల్లాలో కొందరు ఉపాధ్యాయులను అక్రమంగా బదిలీ చేశారన్నారు. ఇలాంటి అక్రమ బదిలీలను ఆపకుంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

ఖానాపూర్: పట్టణంలోని ఏఆర్‌ఎస్ జూనియర్ కళాశాలలో ఈనెల 22న రాజ్యాంగంపై నిర్వహించిన క్విజ్‌పోటీల్లో గెలుపొందిన విజేతలకు గురువారం బహుమతులు పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన సాగర్, జీవన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోటీల్లో ప్రథమ బహుమతి జె.శివచరణ్, సుభాష్, ద్వితీయ బహుమతి ప్రజ్ఞ, అన్నపూర్ణ, తృతీయ బహుమతి తులసి గెలిచినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా స్థానిక పాతబస్టాండ్ వద్ద బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎస్సై శంకర్, కావలి సంతోష్, శంకర్, అశోక్, రాజేశ్వర్, రమేశ్ పాల్గొన్నారు.



సిరికొండ: వేషధారణలో విద్యార్థులు



నేరడిగొండ: తహసీల్దార్ కార్యాలయం వద్ద..



బోథ్: బహుమతులు అందజేస్తున్న సీఐ కిరణ్‌కుమార్



ఇచ్చోడ: జెండాతో విద్యార్థుల ప్రదర్శన

మురిసిన మువ్వన్నెల జెండా

జిల్లా వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా ఎగురవేశారు. బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే జోగు రామన్న, జెడ్పీ క్యాంపు కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, బీజేపీ కార్యాలయంలో పాయల్ శంకర్, బోథ్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బాపురావు జాతీయ జెండా ఆవిష్కరించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. - సాక్షి, నెట్‌వర్క్



గుడిహత్నూర్‌లో..



ఆదిలాబాద్‌రూరల్: జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న



జైనథ్: జెండా వందనం చేస్తున్న తహసీల్దార్, ఎంపీపీ



నార్నూర్: జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్‌కు స్వాగతం పలుకుతున్న ఎన్‌సీసీ విద్యార్థులు



బజార్‌హత్నూర్: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ గంగాధర్, అధికారులు



ఆదిలాబాద్‌రూరల్: జాతీయగీతం ఆలపిస్తున్న పాయలశంకర్, బీజేపీ నాయకులు



తాంసి: తహసీల్దార్ కార్యాలయంలో..



బేల: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో రవీందర్



ఇంద్రవెల్లి: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్



తలమడుగు: బహుమతులు అందిస్తున్న జెడ్పీటీసీ

జాతీయ జెండాకు అవమానం



పాదరక్షలు ధరించి జాతీయ గీతం ఆలపిస్తున్న నాయకులు

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాకు అవమానం జరిగింది. పట్టణంలోని శాంతినగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు చొక్కపై జాతీయ జెండాను తలకిందులుగా పెట్టాడు. మరోవైపు ఎంఐఎం ఆధ్వర్యంలో నాయకులు పాదరక్షలు ధరించి జాతీయ జెండా ఆవిష్కరించారు. కాగా ఈరెండు సంఘటనలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ మారాయి.

పరామర్శ



పరామర్శిస్తున్న జెడ్పీ చైర్మన్

నార్నూర్: అటవీశాఖ సిబ్బంది కొట్టడంతో జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని నాగల్‌కొండ గోండుగూడకు చెందిన కోవ లింబారావును గురువారం జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని రిమ్స్ డైరెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబసభ్యులకు భరోసా కల్పించి ఆర్థిక సాయం అందజేశారు.

ఆదిలాబాద్‌టౌన్: నార్నూర్ మండలం నాగలకొండ గ్రామానికి చెందిన గిరిజనుడు కోవ లింబారావుపై అటవీశాఖ అధికారులు దాడి చేయడం సరికాదని డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్ అన్నారు. రిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాధితుడిని గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాడులకు పాల్పడిన అటవీ అధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

క్రీడలతో మానసికోల్లాసం



క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నేరడిగొండ: క్రీడలతోనే మానసికోల్లాసం కలుగుతుందని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. గురువారం మండలంలోని బొందిడిలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. గ్రామ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, సర్పంచ్ ఆడె అనిత జనార్దన్, కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ నాయకులు ఆడె గజేందర్, తెలంగాణ రాష్ట్ర లెక్చరర్ల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్, ఎంపీటీసీ పండరి, చంద్రశేఖర్ యాదవ్, కరణ్ సింగ్ పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

ఇంద్రవెల్లి: గ్రామీణ ప్రాంత యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఉట్నూర్ సీఐ సైదారావ్ అన్నారు. గురువారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వాలీబాల్ పోటీలు ప్రారంభించారు. అనంతరం క్రీడా పరికరాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రాథోడ్ రాంచందర్, కోవ భీంరావ్, మడావి దేవ్‌రావ్, పెందోర్ బండు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు

బజార్‌హత్నూర్: విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో రూ.1,80 కోట్ల నిధులతో నిర్మించిన గిరిజన బాలికల పోస్టుమెట్రిక్ వసతిగృహం భవనాన్ని ప్రారంభించారు. మనఊరు.. మనబడి కార్యక్రమంలో భాగంగా భూతాయి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ డీడీ దిలీప్‌కుమార్, జెడ్పీటీసీ మల్లేపూల నర్సయ్య, ఐటీడీఏ ఈఈ భీంరావ్, ఏటీడీవో సౌజన్య, ఎంపీటీసీ లక్కం తిరుమల, సర్పంచ్‌లు పరచలావణ్య, అనిత, విద్యాసాగర్, కానిందే రాజారాం, కరాడే బ్రహ్మానంద్, చట్ల విలాస్, పరచ సాయన్న, కుర్మే లక్ష్మణ్ పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ ఎదుట రైతుల ఆందోళన



రాస్తారోకో చేస్తున్న రైతులు

నేరడిగొండ: వ్యవసాయానికి త్రీఫేజ్ కరెంట్ ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ.. గత మూడు రోజులుగా త్రీఫేజ్ కరెంట్ లేక ఇబ్బంది పడుతున్నామని వాపోయారు. యాసంగిలో పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. కాంగ్రెస్ మండల కన్వీనర్ ఆడే వసంత్‌రావు, జాదవ్ వసంత్‌రావు, జాదవ్ వసంత్‌రావు, కుంటాల(కె) సర్పంచ్ ఎల్లుల్ల అశోక్ రైతులకు మద్దతు తెలిపారు. రైతులకు 24 గంటలు కరెంట్ అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఏఈ నాగేంద్ర ప్రసాద్ ఉన్నతాధికారులతో మాట్లాడి విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని చెప్పడంతో రైతులు శాంతించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న రైతులు

బోథ్: కరెంటు కోతలకు నిరసనగా మండల కేంద్రంలో రైతులు రాస్తారోకో నిర్వహించారు. రైతులకు 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందన్నారు. జై జవాన్.. జై కిసాన్ అంటూ నినాదాలు చేశారు. రైతుల ధర్నాకు కాంగ్రెస్, బీజేపీ నాయకులు మద్దతు తెలిపారు. నీరు లేక పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. కరెంటు కోతలను ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు.



ఆదిలాబాద్: చిన్నారులతో అక్షరాభ్యాసం తల్లిదండ్రులు



చిన్నారులతో అక్షరాలు దిద్దిస్తున్న తల్లిదండ్రులు, వేదపండితుడు

వైభవంగా వసంత పంచమి

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలో గురువారం వసంత పంచమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. జిల్లా కేంద్రం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య హోమం నిర్వహించారు.

నేరడిగొండ: మండల కేంద్రంలోని శ్రీసరస్వతీ శిశు మందిర్ ప్రాథమిక పాఠశాలతో గురువారం వసంత పంచమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి వీడీసీ చైర్మన్ ఏలేటి రవీందర్ రెడ్డి హాజరై ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం శ్రీజైవంత్ మహరాజ్‌చే చిన్నారులకు అక్షరాభాస్యం చేయించారు. పాఠశాల ప్రబంధకారని కార్యదర్శి గాజుల నర్సయ్య కమిటీ సభ్యులు, ప్రధానాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

బోథ్: మండలంలోని సోనాల గ్రామంలో వివేకానంద పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. సోనాలతో పాటు చుట్టుపక్కల గల గ్రామాలకు చెందిన విద్యార్థులు అక్షరాభ్యాసంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణ చైతన్య, కరస్పాండెంట్ ఇస్తారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బోథ్: వివేకానంద పాఠశాలలో..

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలోని శ్రీసరస్వతి శిశుమందిర్ పాఠశాలలో గురువారం వేద బ్రాహ్మణ పండితులు ప్రవీణ్ దేశ్‌పాండే ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. 100 మంది పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ పరచ లావణ్య, ఎంపీటీసీ లక్కం తిరుమల, ప్యాక్స్ డైరెక్టర్లు చట్ల వినిల్, లింగన్న, చైర్మన్ నాగానాథ్, రాజన్న. ప్రధానోపాధ్యాయులు వెంకట రమణ, ఉపాధ్యాయులు దుబ్బుల రమణ, స్వప్న పాల్గొన్నారు.



నేరడిగొండ: అక్షరాభ్యాసం చేయిస్తున్న పంతులు

అటెన్షన్ ప్లీజ్.. ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్



తాంసి: మండలంలోని సావర్గాం గ్రామంలో ఇళ్ల మధ్య ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. ఎలాంటి కంచె లేకుండా ఉండడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. సంబంధిత విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి భద్రత చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

- సంబంధిత అధికారి: మనోజ్ కుమార్, ఏఈ, తాంసి, ఫోన్: 94408 11696

యూనిఫాంల పంపిణీ

ఖానాపూర్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వర్తించే సిబ్బందికి గురువారం ఎమ్మెల్యే రేఖానాయక్ యూనిఫాంలను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, వైస్ చైర్మన్ ఖలీల్, సత్యం, శ్రీనివాస్, సంతోశ్, సురేశ్, పాల్గొన్నారు.